క్లుప్తంగా

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత



పరకాల : మండల కేంద్రానికి చెందిన సాయి కృష్ణకు అతడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఐ వెంకటరత్నం చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ వివరాలు వెల్లడించారు. సాయికృష్ణ సెల్‌ఫోన్ పోగొట్టుకుని సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో సెల్‌ఫోన్ లొకేషన్‌ను ఐడెంటిఫై చేసి స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు.

రెడ్డి సంఘం మండల కమిటీ ఎన్నిక



ఎల్కతుర్తి : మండల కేంద్రంలో రెడ్డి సంఘం మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలంలోని జీల్గుల గ్రామానికి చెందిన గూటం జోగిరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చల్లా రామకృష్ణారెడ్డి, పానుగంటి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండా ప్రతాప్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా కొన్నె దేవేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా నల్లా రాజిరెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, తోకల సదాశివరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సాంబరెడ్డి, వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పాపిరెడ్డి, రమణారెడ్డి, అన్నారెడ్డి, బొందిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కొమ్మాల్‌రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

మైనార్టీలు ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకోవాలి

దామెర : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థికసాయం కోసం అర్హులైన మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాలనూ ఆదుకుంటున్న తరహానే మైనార్టీల కోసమూ సాయం ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు. అర్హులు ఈనెల 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మైనార్టీ పేదలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని కోరారు.

వరద బాధితులకు బియ్యం అందజేత



శాయంపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భూపాలపల్లి నియోజకవర్గంలోని మోరంచపల్లె జలదిగ్బంధంలో చిక్కుకోగా నిరాశ్రయులైన వారికి జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ సోమవారం 2 క్వింటాళ్ల సన్న బియ్యం అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వరద బాధితులకు సమాజం అండగా నిలవాలని ఆకాంక్షించారు. దాతలు ముందుకొచ్చి సాయం అందించాలని కోరారు.

బాధిత కుటుంబానికి చేయూత



శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన చిలుకల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతడి కూతురి స్నేహితులు బాధిత కుటుంబానికి సోమవారం రూ.7,550లు సాయం అందించారు. తొలుత మల్లయ్య కుటుంబాన్ని అతడి కూతురు స్నేహితులు పరామర్శించారు. సాయం అందజేసిన వారిలో పరిపూర్ణాచారి, అనిల్, నాగరాణి, స్రవంతి, వెంకటేష్, రమేష్, విష్ణు, సుమన్, సునీల్, రవీందర్, మహేందర్, కరుణాకర్, ప్రశాంత్, ప్రవీణ్, రమేష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

హసన్‌పర్తి: విద్యుదాఘాతానికి గురై ఓ గేదె మృతి చెందిన ఘటన పలివేల్పులలో సోమవారం చోటు చేసుకుంది. లక్ష్మయ్యకు చెందిన గేదె మేతకు వెళ్లి మలకుంట కట్ట వద్ద విద్యుదాఘాతానికి గురై చనిపోయింది. బాధిత రైతును ఆదుకోవాలని స్థానికులు కోరారు.

బాధిత వ్యాపారస్తులను ఆదుకుంటాం

● రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



పరకాల : గండె వెంకటేశ్వర్లు దుకాణాన్ని పరిశీలిస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్లు

పరకాల : భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వ్యాపారస్తులను ఆదుకుంటామని రైతు విమోచన కమిషన్ రాష్ట్ర చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణం జలమయం కాగా వరదలు దుకాణాల్లో వచ్చి ఎరువులు, పురుగుల మందులు దెబ్బతిని నష్టపోయిన పలువురు స్థానిక వ్యాపారస్తులను ఆయన సోమవారం పరామర్శించారు. పలు దుకాణాలను, గోదాములను సందర్శించి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వరదల కారణంగా రైతులు, ప్రజలు, వ్యాపారస్తులు నష్టపోయారని ఆందోళన వెలిబుచ్చారు. వ్యాపారస్తుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పరామర్శ

ఆత్మకూరు : మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన మామిడిపల్లి కాంతయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని రాష్ట్ర రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. గూడెప్పాడ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న రజనీకర్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు బాబుమియా, అంకతి రవి, లక్కర్సు లింగమూర్తి, సముద్రాల భిక్షపతి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని వరికోలు గ్రామానికి చెందిన దొగ్గెల కోర్నెల్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ధైర్యం కల్పించారు. ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కుమారస్వామి, అశోక్, భుజంగరావు, దొగ్గెల శారద కుమారస్వామి, రాజయ్య, సాంబయ్య, సమ్మయ్య, రాజ్‌కుమార్, వివేక్ తదితరులు పరామర్శించారు.



నడికూడ : కోర్నెల్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్లు

హామీల అమలులో నిర్లక్ష్యం తగదు

● టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి వీరస్వామి



వినతిపత్రం అందజేస్తున్న వీరస్వామి, నాయకులు

పరకాల : ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని వీరస్వామి అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడారు. నూతన పీఆర్సీని వెంటనే ఏర్పాటు చేసి ఐఆర్‌ను మంజూరు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టాలని, జీఓ నంబర్ 317 వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలని, పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాచర్ల భిక్షపతి, దేవునూరి శ్రీనివాస్, ఎల్తూరి నర్సయ్య, భాను ప్రసాద్, ప్రతాపగిరి శ్రీనివాస్, కె.సాంబశివరావు, తంగళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాల పెంపునకు శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న రాంధన్

ధర్మసాగర్ : ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాల పెంపు కోసం మండలంలోని ఉపాధ్యాయులకు మండల స్థాయి ఈనెల 2 నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు మండల నోడల్ అధికారి బి.రాంధన్ తెలిపారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మౌలిక భాష, గణిత సామర్థ్యాల సాధనా కార్యక్రమాలపై ప్రభుత్వ పాఠశాలల్లో గతేడాది ప్రారంభించి విజయవంతమైనట్లు తెలిపారు. దానికి కొనసాగింపుగా ఈనెల 2 నుంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు విడతల వారీగా విద్యా శాఖ శిక్షణ ఇవ్వనుందని చెప్పారు. ఇందుకు సంబంధించి స్థానిక బాయ్స్ హైస్కూల్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈనెల 2, 3 తేదీల్లో తెలుగు, 7, 8 తేదీల్లో గణితం, 9, 10 తేదీల్లో ఆంగ్లం సబ్జెక్టుల్లో శిక్షణ ఉంటుందని వివరించారు. ఉపాధ్యాయులందరూ తాము బోధిస్తున్న సబ్జెక్ట్‌తోపాటు అదనంగా మరో సబ్జెక్టులో కూడా తప్పనిసరిగా శిక్షణ పొందాలని చెప్పారు. శిక్షణకు సంబంధించిన సామగ్రిని సిద్ధం చేసుకోవాలని రిసోర్స్ పర్సన్లకు సూచించారు. శిక్షణ కేంద్రానికి ఇన్‌చార్జ్‌గా హైస్కూల్ హెచ్‌ఎం ఉమామహేశ్వర్‌రావు వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపెండ్యాల స్కూల్ హెచ్‌ఎం పురుషోత్తంరెడ్డి, రిసోర్స్ పర్సన్లు నరేష్‌కుమార్, శ్యామ్‌సుందర్, సమ్మయ్య, సదానందం, సీఆర్పీలు పద్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో ‘కళ్ల కలక’ నివారణ



మందులు అందజేస్తున్న డాక్టర్ రాజేశ్వరి, సర్పంచ్ రాజమణి

ఐనవోలు : సరైన జాగ్రత్తలు పాటిస్తే కండ్ల కలక వ్యాధిని నివారించవచ్చని ఆయుర్వేద వైద్యురాలు పి.రాజేశ్వరి తెలిపారు. మండలంలోని కొండపర్తిలో సోమవారం నిర్వహించిన ఆయుర్వేద వైద్యశిబిరంలో పలువురికి కండ్ల కలక నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. వర్షాకాల నేపథ్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి 64 మందికి నేత్రబిందు, ఇటోన్, ఆప్టోకేర్ మందులు అందించామన్నారు. కళ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్యులనను సంప్రదించాలని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాజమణి, ఉపసర్పంచ్ సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల చొరవతో విద్యుత్ పునరుద్ధరణ



మరమ్మతు పనులు చేపడుతున్న విద్యుత్ సిబ్బంది

శాయంపేట : అధికారులు చొరవ తీసుకుని మండలంలోని కొప్పుల గ్రామంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో 6 డీటీఆర్‌లు కిందపడిపోగా విద్యుత్ సరఫరా నిలిచిపోగా కొద్ది రోజుల క్రితం ఆ శాఖ డీఈ సామ్యనాయక్, ఏడీఈ దేవేందర్‌నాయక్ సందర్శించి పరిశీలించారు. పునరుద్ధరణ పనులు చేయాలని చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ క్రమంలో డీఈ సామ్యనాయక్ పర్యవేక్షణలో ఏఈ రాజ్‌కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, హెల్పర్లు ఆరు కొత్త డీటీఆర్‌లను సోమవారం అమర్చారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అలాగే చలివాగు ప్రాజెక్టు సమీపంలో తెగిపోయిన 11 కేవీ విద్యుత్ వైర్లకు మరమ్మతు చేసి సవరించారు. విద్యుత్ పునరుద్ధరణలో చొరవ చూపిన అధికారులకు, సిబ్బందికి సర్పంచ్ గోలి మాధురి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

పింఛన్ నుంచి పన్ను వసూలు

హసన్‌పర్తి: ఇంటి పన్నుల పేరుతో ఆసరా పింఛన్ల డబ్బులో నుంచి కోత విధిస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన హసన్‌పర్తి మండలం సీతంపేటలో సోమవారం చోటు చేసుకుంది. జూలై మాసానికి సంబంధించిన పింఛన్ డబ్బులకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట క్యూకట్టారు. ఈక్రమంలో సదరు పంచాయతీ కార్యదర్శి అక్కడికి చేరుకుని ఇంటి పన్నుల రికార్డును పరిశీలిస్తూ పింఛన్ సొమ్ము నుంచి ఇంటి పన్ను వసూలు చేశారు. ఈ విషయమై సర్పంచ్ శరత్‌కుమార్‌ను వివరణ అడగగా, మొండి బకాయిలు ఉన్న పెన్షన్‌దారుల నుంచి మాత్రమే ఇంటి పన్ను వసూలు చేసినట్లు తెలిపారు.

ముగిసిన రిలే నిరాహార దీక్షలు



దీక్షలను విరమింపజేస్తున్న వీసీ రమేష్, రిజిస్ట్రార్

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులుగా కేయూ పరిపాలన భవనం ఎదుట నిర్వహిస్తున్న కాంట్రాక్టు మహిళా అధ్యాపకుల సమర రిలే నిరాహార దీక్షలను వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ సోమవారం సాయంత్రం విరమింపజేశారు. వీసీ వెంట రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య ఉన్నారు.

నామమాత్రంగా స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం తనిఖీ

దామెర : కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం మండలంలో నామమాత్రంగా తనిఖీ చేసిందన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. బృందం మండల కేంద్రంలో సోమవారం పర్యటించగా పలు వార్డుల్లోని అపరిశుభ్రత వారికి కనపడకుండా అధికారులు ఇతర ప్రాంతాలను మాత్రమే సందర్శింపజేసినట్టు తెలుస్తోంది. అధికారులు సూచించిన ఇళ్లను మాత్రమే బృందం పరిశీలించిందని పలువురు బహిరంగంగానే విమర్శించడం కనిపించింది. బృందం సెప్టిక్ ట్యాంకులు, కిచెన్‌గార్డెన్, ఇంకుడు గుంతల నిర్వహణ, మరుగుదొడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, డంపింగ్ యార్డులను పరిశీలించినట్లు అధికారులు వినుత, శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకర్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ నాగరాజు, ఏపీఓ శారద, సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



పరకాల : బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఆర్పీ.జయంత్‌లాల్ జన్మదినం సందర్భంగా పట్టణానికి చెందిన శివాజీ యువసేన ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 20 మంది రక్తదానం చేయగా వారికి జయంత్‌లాల్ ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువసేన నాయకులు వెనిశెట్టి రాజేశ్, తిరుపతి, కోడెపాక సాయికృష్ణ, కోడెపాక శ్రవణ్, జిల్లెల రాజ్‌కుమార్, పాషా, పుల్లం రఘు తదితరులు పాల్గొన్నారు.

‘గురుకుల’ ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి



విద్యారణ్యపురి: విద్యార్థులకు పురుగులతో కూడిన భోజనం పెడుతున్న ఆత్మకూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్‌సీఓ) కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.

చెక్కులు అందజేత

సంగెం : నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరంగా మారిందని జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గవిచర్లలో ఇటీవల అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన లబ్దిదారులు లింగాల ప్రేమలతకు రూ.60 వేలు, మండపురి సునీతకు రూ.28వేలు, సామల లక్ష్మికి రూ.24 వేలు, యార యాకలక్ష్మికి రూ.16 వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లే.. స్వీపర్లు

● మండల సర్వసభ్య సమావేశంలో చర్చ

హసన్‌పర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు లేకపోవడంతో ఉపాధ్యాయులే చీపురు పట్టాల్సి వస్తోందని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హసన్‌పర్తి మండల పరిషత్ అధ్యక్షురాలు కేతపాక సునీత అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. విద్యాశాఖపై జరిగిన చర్చ సందర్భంగా సూదన్‌పల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువుల్లో నుంచి లక్షలాది రూపాయల మత్స్య సంపద వరదకు కొట్టుకుపోయిందని నాగారం సర్పంచ్ అరుణకుమార్ అన్నారు. వరదలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ గంగమ్మ తెలిపారు. వాగుకోతకు గురైన మల్లారెడ్డిపల్లి–సూదన్‌పల్లి మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జికి చర్యలు చేపట్టాలని ఎంపీపీ కేతపాక సునీత ఆదేశించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు రేనుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు రూ.61 కోట్లు మంజూరు

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పరకాల నియోజకవర్గంలోని రోడ్ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.61 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. హనుమకొండలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. దామెర మండలంలోని ల్యాదల్ల గ్రామం నుంచి పులుకుర్తి క్రాస్, వెల్లంపల్లి మీదుగా పరకాలకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.29 కోట్లు, నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట నుంచి సంగెం మండలంలోని నలబెల్లి, మొండ్రాయి, పల్లారుగూడ మీదుగా గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.32 కోట్లు మంజూరైనట్టు వివరించారు. సదరు రహదారుల నిర్మాణంలో భాగంగా ఆయా గ్రామాల పరిధిలోని సీసీ రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణం కూడా చేపడతామని చెప్పారు. రహదారుల నిర్మాణంతో గ్రామాల్లో రవాణ సౌకర్యాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాద్రి

ధర్మసాగర్ (వేలేరు) : ప్రజాఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి స్పష్టం చేశారు. మండలంలోని కన్నారం గ్రామంలో ఓపీడీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మార్క వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభకు అతిథిగా వెంకటాద్రి హాజరై మాట్లాడారు. భూస్వామ్య విధానం రద్దు, దున్నేవానికి భూమి కోసం వ్యవసాయక విప్లవం ద్వారా ఉద్యమాలు నిర్మించగలమని చెప్పారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి మితవాద వైఖరిని అనుసరించి పార్లమెంటరీ పంథాలోకి వెళ్లి ప్రజాసమస్యలను గాలికొదిలేసి రివిజనిస్టులుగా మారినట్టు తెలిపారు. దేవులపల్లి, నాగిరెడ్డి చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. ప్రజలందరూ ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలన్నారు. యూసీసీఆర్ఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకుడు పోలెబోయిన ముత్తయ్య మాట్లాడుతూ కన్నారం ప్రజలు పోరాడి 211 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటున్నారని తెలిపారు. నవోదయ కళాకారులు బాలకృష్ణ, పాపారావు, నందు నాగేశ్వర్‌రావు విప్లవ గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో నాయకులు కల్తీ లెనిన్, మొగిలిచర్ల వీరస్వామి, పొన్నాల సమ్మయ్య, ఇజ్జగిరి రవీందర్, కాశిబోయిన ఎల్లయ్య, బొల్లం కనకయ్య, సింగారపు శాంత, ఖాత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర



రోడ్డును పరిశీలిస్తున్న ఇందిర

ధర్మసాగర్ : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు వరద ప్రభావిత ప్రాంతాలపై ముందుచూపు లేకపోవడంతోనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర విమర్శించారు. మండలంలోని పెద్దపెండ్యాల నుంచి క్యాతంపెల్లి వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు మత్తడి తెగి కోతకు గురి కావడంతో ఆ ప్రదేశాన్ని సోమవారం ఆమె సందర్శించి పరిశీలించారు. రైతులు, స్థానికులతో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిర మీడియాతో మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు చెరువులు, కుంటలు గండ్లు పడి కోతకు గురి కాగా ఎమ్మెల్యే రాజయ్య పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పెద్దపెండ్యాలలో చెరువు మత్తడి పడడంతో క్యాతంపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కోతకు గురైందని చెప్పారు. వరదలకు రోడ్లు దెబ్బతినడంతో ప్రజల, రైతుల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పందించి రోడ్డుకు కోత పడిన చోట కొత్త బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, సీనియర్ నాయకులు జగదీష్‌రెడ్డి, కీసర దిలీప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జాలిగపు లక్ష్మీ, అంకం రాజకుమారి, పెద్దపెండ్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం ధ్యేయం



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి తదితరులు

ఆత్మకూరు : అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయమని వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో 12 మంది లబ్దిదారులకు సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గొర్రెలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గొర్రెలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుందని చెప్పారు. గొర్రెల పంపిణీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గొర్రెలను పంపిణీ చేసినటుట్టి తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి ధర్మానాయక్, ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు పాపని రవీందర్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ అంకూస్, తిరుమలగిరి సర్పంచ్ రంపీస మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



పోస్టుకార్డులు ప్రదర్శిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

నయీంనగర్: జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే – ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డుల ద్వారా సోమవారం విన్నవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జేహెచ్ఎస్ హెల్త్ కార్డులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లాల వెంకటరమణ, జిల్లా మాజీ అధ్యక్షుడు పిన్నా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల శాంతి ర్యాలీ

ఎంజీఎం: మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ క్రిస్టియన్ ప్రతినిధులు వరంగల్‌లోని పోచమ్మమైదాన్ నుంచి ఎంజీఎం జంక్షన్ వరకు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు దారుణమని వాపోయారు. కార్యక్రమంలో వరంగల్ మిషనరీ దీన్‌దయాళ్ అరుణ్ జేమ్స్, రాజు, కిన్నెర రవి తదితరులు పాల్గొన్నారు.